TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 331 | గురువారం 12 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## సిలిండర్ బుకింగ్‌లో అపరిచితులకు ఓటీపీ చెప్పొద్దు: ఏసీపీ

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతోంది. దీని ప్రభావం ఆయిల్, గ్యాస్ రంగాలపై పడింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కొరత ఏర్పడే అవకాశం ఉందంటూ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ ఈ సిలిండర్ గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలను సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి హెచ్చరిస్తున్నారు.

వార్త 2లో

## దానం నాగేందర్, కడియం
# శ్రీహరికి ఊరట

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యే లపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారా ల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు.




వార్త 2లో



## ఫిరాయింపు లపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

వార్త 2లో



## బీఆర్ఎస్‌లోనే ఉన్నా.. కాంగెస్‌తో కలిసి పని చేస్తున్నా: కడియం శ్రీహరి

అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి( ) స్వాగతించారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు.

వార్త 2లో

## ఫిరాయింపులను ప్రోత్సహించేలా
# అసెంబ్లీ స్పీకర్ తీర్పు

- శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు
- ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలి
- అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

వార్త 2లో




## పశ్చిమాసియాలో ఐటీ కంపెనీలకు
# ఇరాన్ హెచ్చరికలు

గల్ఫ్ ప్రాంతాల్లో భీకర యుద్ధం కొనసాగుతోంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ పశ్చిమాసియా దేశాలపై విరుచుకుపడుతుంది. ఈ క్రమంలో తాజాగా యూఏఈకి సంబంధించిన పోర్టులోని ఓ కంటైనర్ నౌక లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగింది. ఇలా పలు ప్రాంతాల్లో ఇరాన్ డ్రోన్ దాడులు చేస్తూ.. గల్ఫ దేశాలను టెన్షన్ పెడుతుంది.



వార్త 2లో



## క్షేమంగా ఉన్న ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా

ఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఘర్షణల్లో గాయపడినట్టు వచ్చిన వార్తలను ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ కుమారుడు యూసఫ్ పెజిష్కియాన్ బుధవారంనాడు ఒక ప్రకటనలో ఖండించారు.

వార్త 2లో

## యువరాజుకి
# ఏమీ తెలీదు

- రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు
- దేశ యువతపై ఆయనకు అవగాహన లేదు
- యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం
- బహిరంగ సభలో ప్రధాని మోదీ

వార్త 2లో

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు.





## మావోయిస్టులకు
# మరో భారీ దెబ్బ

దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం సాకారం కానుంది. ఒడిశాలోని కంధమాల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో నీతూ కూడా ఉన్నారని జిల్లా ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టు పార్టీ స్టేట్ కమిటీ సభ్యురాలు ఆమె కొనసాగుతున్నారని చెప్పారు.

వార్త 2లో

# సిలిండర్ బుకింగ్‌లో అపరిచితులకు ఓటీపీ చెప్పొద్దు: ఏసీపీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతోంది. దీని ప్రభావం ఆయిల్, గ్యాస్ రంగాలపై పడింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కొరత ఏర్పడే అవకాశం ఉందంటూ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ ఈ సిలిండర్ గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలను సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి హెచ్చరిస్తున్నారు. అందుకోసం నకిలీ ఎల్పీజీ బుకింగ్ వెబ్ సైట్లను సైబర్ నేరగాళ్లు ఓపెన్ చేస్తున్నారని తెలిపారు.ాబుధవారం హైదరాబాద్‌లో ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ.. ఈ వెబ్ సైట్ల ద్వారా త్వరగా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తామని ప్రకటనలు చేస్న?న్నారని చెప్పారు. సదరు ప్రకటనలు నమ్మి గ్యాస్ సిలిండర్ బుక్ చేసి మోసపోయే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టం చేస్తున్నారు. అపరిచిత వ్యక్తులు పంపే వెబ్ సైట్ల లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికృత ఎల్పీజీ వెబ్ సైట్‌లో మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని గ్యాస్ వినియోగదారులకు సూచిస్తున్నారు.త్వరగా సిలిండర్ సప్లై చేస్తామని అంటే.. అది మోసమని గ్రహించాలని పేర్కొన్నారు. సిలిండర్ బుకింగ్ పేరిట అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్ప వద్దంటూ గ్యాస్ వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ తరహా మోసాలకు ఎవరైనా గురైయితే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి స్పష్టం చేశారు.

# ఫిరాయింపులపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై మంత్రి సీతక్క) స్పందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూ రంగా ఉందని విమర్శించారు. కేటీఆర్.. ముందు క్షమాపణలు చెప్పి మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలను తీసుకున్నారని.. మండలి చైర్మన్ పదవి లాగేసుకున్నారని గుర్తుచేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నీతి మంతుడైనట్టు మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ తన పరిధి మేరకే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 'బీఆర్ఎస్ తీసుకుంటే అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ తీసుకుంటే ప్రజాస్వామ్యంపై దాడా' అంటూ మంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలని అంటూ మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ఫిరాయింపులను ప్రోత్సహించేలా అసెంబ్లీ స్పీకర్ తీర్పు

### శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు

### ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలి

### అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత పిటీషన్‌ను డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో... శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పాపమని అ న్నారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినా అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు(బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.

### ప్రజాస్వామ్యానికే చేటు..

గాంధీభవన్‌లో సంసారం చేస్తూ...కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటని బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి.. ఆ పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు ఇచ్చారని ఆగ్రహించారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. శాసనసభ స్పీకర్... స్వతహాగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించ కూడదని హితవు పలికారు.

### ఆ బాధ్యత ప్రజలదే..

ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలని బండి సంజయ్ కోరారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అనర్హత పిటిషన్‌పై అక్కడి అసెంబ్లీ స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని ప్రస్తావించారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌లోనే ఉన్నా.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా: కడియం శ్రీహరి

హైదరాబాద్,

అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి( ) స్వాగతించారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తిస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు.మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యా శాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు.

# దానం నాగేందర్, కడియం శ్రీహరికి ఊరట

హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారా ల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు.దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాల ంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు(బుధవారం) విచారణ చేపట్టారు. ఈ విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు.దానం, కడియం





వాంగ్మూలాలను (ఫ్ఘవఎవత్ం) పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. రేపు (గురువారం) సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇవాళ తీర్పు వెలువరించారు.

### దానం నాగేందర్ ఏమన్నారంటే..

స్పీకర్ తనపై అనర్హత వేటు వేసినా పోరాటం ఆపనని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పొరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

# క్షేమంగా ఉన్న ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా

టెహ్రాన్:

ఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఘర్షణల్లో గాయపడినట్టు వచ్చిన వార్తలను ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ కుమారుడు యూసఫ్ పెజిష్కియాన్ బుధవారంనాడు ఒక ప్రకటనలో ఖండించారు. మొజ్తాబా ఆరోగ్యంతో, సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ఖమేనీ ఆరోగ్యం, ఆచూకీ విషయంపై ఊహాగానాల నేపథ్యంలో యూసఫ్ తాజా ప్రకటన చేశారు. మొజ్తాబా గాయపడినట్టు వస్తున్న వార్తలు తన దృష్టికి వచ్చాయని, ఆయనతో టచ్‌లో ఉన్న స్నేహితులతో ఈ విషయమై ఆరా తీసానని యూసఫ్ తెలిపారు. ఆయన సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నట్టు వారు తెలిపారని చెప్పారు. యూసఫ్ పెజిష్కియాన్ ప్రభుత్వ సలహాదారుగా కూడా ఉన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పుడు మొజ్తాబా కాళ్లకు పలుచోట్ల గాయాలైనట్టు పేరు చెప్పడానికి నిరాకరించిన ఇరాన్ అధికారులను ఉటంకిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ఇటీవల ఒక కథనం ప్రచురించింది. అత్యంత భద్రత కలిగి, కొద్దిమందికి మాత్రమే తెలిసిన సురక్షిత ప్రదేశంలో ఆయన ఉన్నట్టు తెలిపింది. సుదీర్ఘ కాలం సుప్రీం నేతగా ఉన్న అయతొల్లా అలీ ఖమేనీ ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందడంతో ఆయన కుమారుడైన మొజ్తాబాను గత ఆదివారంనాడు కొత్త సుప్రీం నేతగా ఇరాన్ ప్రకటించింది. అయితే అప్పటి నుంచి ఆయన బహిరంగంగా కనిపించడం కానీ, దేశాన్ని ఉద్దేశించి లిఖిత పూర్వక ప్రకటన చేయడం కానీ జరగలేదు. దీంతో ఆయన ఆచూకీ, ఆరోగ్యంపై ఊహాగానాలు వెలువడ్డాయి.

# పశ్చిమాసియాలో ఐటీ కంపెనీలకు ఇరాన్ హెచ్చరికలు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

గల్ఫ్ ప్రాంతాల్లో భీకర యుద్ధం కొనసాగుతోంది. అమెరికా– ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ పశ్చిమాసియా దేశాలపై విరుచుకుపడుతుంది. ఈ క్రమంలో తాజాగా యూఏఈకి సంబంధించిన పోర్టులోని ఓ కంటైనర్ నౌక లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగింది. ఇలా పలు ప్రాంతాల్లో ఇరాన్ డ్రోన్ దాడులు చేస్తూ.. గల్ఫ దేశాలను టెన్షన్ పెడుతుంది. ఇదే సమయంలో పశ్చిమాసియాలోని ఐటీ కంపెనీలకు ఇరాన్ హెచ్చరికలు కూడా జారీ చేసింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్విడియా, ఒరాకిల్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలకు ఇరాన్ సైన్యం వార్నింగ్ ఇచ్చింది. పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తోందని, తమ ప్రత్యర్థులకు సహకరించే సంస్థలపై దాడులు తప్పవంటూ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ) హెచ్చరించింది. తమ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తున్నారని, ప్రతిదాడులు తప్పవని ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఐటీ, బ్యాంకు దిగ్గజ సంస్థలపై తాము దాడులు చేయడం సబబేనని, ఆయా సంస్థలకు కనీసం కి.మీ. పరిధిలో ఉండొద్దని ఐఆర్‌జీసీ ప్రజలకు సూచించింది. ఐఆర్‌జీసీ నిర్ణయాలను.. దాని అనుబంధ వార్తా సంస్థ తస్నిం న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.మరోవైపు ఇవాళ దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఇరాన్ డ్రోన్ల దాడి చేసింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు అయ్యాయని స్థానిక మీడియా తెలిపింది. దాడి జరిగినప్పటికీ ఎయిర్‌పోర్టు నుంచి విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయి. డ్రోన్ దాడిలో గాయపడివ వారిలో ఒకరు భారతీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# మావోయిస్టులకు మరో భారీ దెబ్బ

ఒడిశా,

దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం సాకారం కానుంది. ఒడిశాలోని కంధమాల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో నీతూ కూడా ఉన్నారని జిల్లా ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టు పార్టీ స్టేట్ కమిటీ సభ్యురాలు ఆమె కొనసాగుతున్నారని చెప్పారు. వీరిపై మొత్తం రూ.1.65 కోట్ల రివార్డు ఉందని ఎస్పీ వివరించారు.2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దేశంలో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశాలలో మాత్రమే మావోయిస్టుల ప్రభావం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రభావం అధికంగా ఉండడంతో.. పోలీసులతోపాటు కేంద్ర భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహించాయి. దీంతో ఈ రాష్ట్రంలో భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. దీనిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు.మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల కూంబింగ్ పెరగడంతో.. ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న జార్ఖండ్, ఒడిశాలోకి ప్రవేశించారు. ఆయా రాష్ట్రాల్లో సైతం పోలీసులు కూంబింగ్ చేపట్టడంతో.. వారంతా పోలీసుల ఎదుట లొంగిపోవడం మినహా గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది. ఇంకోవైపు తెలంగాణ ప్రభుత్వం ఎదుట పలువురు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు లొంగిపోయిన విషయం విదితమే. ఆపరేషన్ కగార్ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది.

# యువరాజుకి ఏమీ తెలీదు

### రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు

### దేశ యువతపై ఆయనకు అవగాహన లేదు

### యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం

### బహిరంగ సభలో ప్రధాని మోదీ

తిరువనంతపురం, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# ప్రధాని ఎప్పటికీ రాజీపడరు.. రాహుల్‌పై విరుచుకుపడిన రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ:

పార్లమెంటు గౌరవాన్ని నిలబెట్టడంలో విపక్ష నేత విఫలమయ్యారని రాహుల్ గాంధీపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఘాటుగా విమర్శించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా బుధవారంనాడు జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ, సహేతుక కారణాలతో కాకుండా ఒకరి ఈగోను తృప్తిపరచడం కోసమే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారని పరోక్షంగా రాహుల్ గాంధీని ప్రస్తావిస్తూ అన్నారు.

### రాజీపడే వ్యక్తి కాదు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రవిశంకర్ ప్రసాద్ సమర్థిస్తూ, ప్రధాని రాజీ పడ్డారంటూ రాహుల్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని అన్నారు. 'లోక్?సభలో విపక్ష నేతకు ఒకమాట చెప్పదలచుకున్నాను. ఈ దేశ ప్రధాని ఎన్నడూ రాజీపడరు' అని పేర్కొన్నారు. వ్యక్తిగత రాజకీయ పోరాటాల కోసం పార్లమెంటును ఉపకరణం చేసుకోవద్దని సూచించారు. ఎవరో ఒక నేతనో, ఒక గ్రూపునో సంతృప్తి పరచేందుకు స్పీకర్‌పై విపక్షాలు ఆయుధాన్ని ఎక్కుపెట్టడం సరికాదన్నారు.

### రాహుల్ ఏమన్నారు?

దీనికి ముందు, రాహుల్ గాంధీ చర్చలో పాల్గొంటూ గత సమావేశాల్లో తనను మాట్లాడనీయలేదని, చాలా అంశాల్లో మోదీ రాజీ పడ్డారని అన్నారు. మోదీ వైఫల్యాలపై మాట్లాడటానికి స్పీకర్ తనను అనుమతించడం లేదని అన్నారు. విపక్ష నేతను లోక్‌సభలో మాట్లాడకుండా స్పీకర్ అడ్డుకోవడం అసాధారణమైన విషయమని పేర్కొన్నారు. పార్లమెంటు ప్రజలదని, ఒక రాజకీయ పార్టీకే పరిమితం కాదని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సంక్షేమమేది?

**అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం వెలగబెడుతున్నా హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేరు. ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. 39**



**(ఎఫ్) రాజ్యాంగ అధికరణం ప్రకారం ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ పీడన, వెలివేతల నుంచి కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. 46వ అధికరణం ప్రకారం అణగారిన వర్గాల విద్య ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది.**

రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కాయకష్టం చేసే వారికి రోజూ పనులు దొరక్కపోవడం, ఉంటుందో, ఊడుతుందో తెలీని ప్రైవేటు ఉద్యోగాలు, తగ్గిపోయిన వేతనాలు, పెరిగిన పని గంటలు, కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో, పేద, అణగారిన వర్గాలకు చెందిన నాలుగు లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ%ఔ% నర్సీపట్నంలోని ఓ బాలికల హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులకు ఒకే మరుగుదొడ్డి, ఒకటే బాత్రూమ్ ఉండటంసహా అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ పరిస్థితిపై చలించిపోయిన రాష్ట్ర హైకోర్టు విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకోబెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) గైడ్‌లైన్స్ ప్రకారం మౌలిక వసతులన్నీ ప్రభుత్వమే కల్పించాలంటూ గత జులైలో ప్రభుత్వాన్ని ఆదేశించింది. జిల్లా సీనియర్ అధికారులు నెలవారీగా తనిఖీలు చేయాలని, ఆ నివేదికలను తెప్పించుకోవాలని సిఎస్‌లను ఆదేశించింది. హైకోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేసినా%ఔ% పరిస్థితుల్లో ఏమాత్రం చలనం లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోకపోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా%ఔ% మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజసమేనా? కేరళలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరగడానికి అక్కడి ప్రభుత్వ విధానాలే కారణమని గుర్తించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

### చైనా జిడిపి పెరగొచ్చు

### ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

### అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


### 50 శాతం సుంకాలు చాలా భారమే

### నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

**భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.**

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక







# టీమ్ఇండియా రికార్డుల సునామీ

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో బ్యాడ్ సెంటిమెంటును బ్రేక్ చేసి టీమ్ఇండియా గర్జించింది. టాస్ ఎవరు గెలిస్తే వారేదే విజయం అనే మాటకు అసలైన జవాబు ఇచ్చింది. అయితే కేవలం టైటిల్ గెలవడమే కాదు, క్రికెట్ చరిత్రలో మున్నెన్నడూ లేని విధంగా రికార్డుల సునామీని సృష్టించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు కివీస్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ గెలుపుతో భారత్ కేవలం ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, గణాంకాల పరంగా ప్రపంచ క్రికెట్‌ను శాసించే స్థాయికి చేరుకుంది. ఒకే మ్యాచ్‌లో ఇన్ని రికార్డులు బద్దలవ్వడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని బలాన్ని బయటపెట్టిన భారత్, ఈ టోర్నీ ద్వారా సాధించిన ఆ అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో టీమ్ఇండియా బ్యాటర్లు సిక్సర్లతో విరుచుకుపడ్డారు. మొత్తం టోర్నీలో భారత్ ఏకంగా 106 సిక్సర్లు బాదింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో ఒక జట్టు ఇన్ని సిక్సర్లు బాదడం ఇదే మొదటిసారి.



## గంభీర్ నవ్వుపై చమత్కరిస్తూ

# ధోనీ అభినందన

భారత క్రికెట్ అభిమానులకు ఇది డబుల్ ధమాకా. ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి టీమిండియా విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ చారిత్రాత్మక గెలుపు ఒక ఎత్తైతే.. టీమిండియా ఇద్దరు దిగ్గజాలు, మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మధ్య జరిగిన ఒక ఆసక్తికరమైన సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వీరిద్దరి మధ్య పడదని, మనస్పర్థలు ఉన్నాయని గత కొన్నేళ్లుగా వస్తున్న వార్తలకు ఈ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చెక్ పెట్టింది. భారత్ వరల్డ్ కప్ గెలవగానే ఎంఎస్ ధోనీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా టీమిండియాకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టాడు. అందులో ధోనీ టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ గురించి చాలా ప్రత్యేకంగా ప్రస్తావించాడు. నేరుగా పేరు చెప్పనప్పటికీ.. "కోచ్ సాబ్.. మీ ముఖం మీద నవ్వు చాలా బాగుంది. ఆ చిరునవ్వుతో కూడిన గాంభీర్యం కలయిక అద్భుతం!" అంటూ ధోనీ చమత్కరించాడు. గంభీర్ సాధారణంగా సీరియస్‌గా ఉంటాడనే విషయాన్ని ధోనీ తనదైన శైలిలో గుర్తు చేస్తూ అభినందించడం అభిమానులను ఖుషీ చేసింది. ధోనీ పెట్టిన ఈ పోస్ట్‌కు గౌతమ్ గంభీర్ వెంటనే స్పందించాడు. "నవ్వడానికి ఇంతకంటే మంచి కారణం ఏముంటుంది? మిమ్మల్ని చూడటం చాలా ఆనందంగా ఉంది!" అంటూ గంభీర్ రిప్లై ఇచ్చాడు. గంభీర్ చేసిన ఈ కామెంట్ కేవలం 3 గంటల్లోనే 60 వేలకు పైగా లైకులను సొంతం చేసుకుంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ స్వీట్ మూమెంట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. "మేము చూడాల్సింది ఇదే.. వరల్డ్ కప్ గెలుపు మాకు ఈ అద్భుతమైన క్షణాన్ని బహుమతిగా ఇచ్చింది" అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. భారత జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది.

## దిగ్గజాలకు ప్రపంచ

# కప్ విజయాన్ని అంకితం చేసిన గంభీర్

టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీమ్ ఇండియా వరల్డ్ కప్? విజయాన్ని ఇద్దరు క్రికెట్ దిగ్గజాలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్, బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ చేసిన సేవలే ఆ విజయానికి పునాది అని గంభీర్ పేర్కొన్నారు. గతంలో ఎదురైన విమర్శల మధ్య కూడా తనకు మద్దతుగా నిలిచిన వారికి ట్రోఫీని అంకితం చేస్తున్నానని తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్?ను 96 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ మూడు సార్లు టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. 2007, 2024 తర్వాత 2026లో మరోసారి ట్రోఫీని దక్కించుకుని టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగానూ చరిత్ర సృష్టించింది. అదనంగా స్వదేశంలో టైటిల్‌ను కాపాడుకున్న తొలి జట్టుగా కూడా నిలిచింది. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గంభీర్ తనపై వచ్చిన విమర్శలకు పరోక్షంగా స్పందించారు. సోషల్ మీడియాలో విమర్శలు చేసే వారికి తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. "సోషల్ మీడియాలో ఉన్నవాళ్లకు నేను బాధ్యత వహించను. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న ఆ 30 మంది ఆటగాళ్లకు మాత్రమే నేను జవాబుదారిని. కోచ్ ఎంత మంచి వాడైనా జట్టు బాగుంటేనే అతడు మంచి కోచ్‌గా కనిపిస్తాడు. ఈ ఆటగాళ్లే నన్ను కోచ్‌గా నిలబెట్టారు" అని గంభీర్ తెలిపారు. అయితే ఈ విజయ సమయంలో కూడా తనకు ముందు పనిచేసిన కోచ్‌లను మర్చిపోలేనని గంభీర్ చెప్పారు. భారత జట్టును బలమైన స్థాయికి తీసుకువచ్చినందుకు ద్రవిడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యువ ప్రతిభను తయారు చేసే వ్యవస్థను బలపరిచినందుకు లక్ష్మణ్‌ను కూడా అభినందించారు. "ఈ ట్రోఫీని నేను రాహుల్ భాయ్, లక్ష్మణ్?కు అంకితం చేస్తున్నాను. భారత జట్టును బలమైన స్థితిలో ఉంచింది రాహుల్ భాయ్ పని. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా యువ ఆటగాళ్లకు మంచి మార్గం చూపింది లక్ష్మణ్ వ్యవస్థ" అని గంభీర్ చెప్పారు. తన కెరీర్‌లో క్లిష్ట సమయంలో మద్దతు ఇచ్చిన వారిని కూడా ఆయన గుర్తుచేశారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక






# చిన్న పిల్లలపై అత్యాచారాలు అరికట్టాల్సిందే

## సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో

## వరలక్ష్మీ శరత్ కుమార్

తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే అత్యాచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఆమె అన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చిన్న పిల్లలను హరాస్ చేసే వాళ్లను, అత్యాచారం చేసే వాళ్లను అసలు వదిలిపెట్టకూడదు. వాళ్లకు సాధారణంగా మరణశిక్ష ఇవ్వడం సరిపోదు. అలాంటి వాళ్లకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలి, కట్ చేసి పడేయాలి' అని వరలక్ష్మి పేర్కొన్నారు.

## త్రిషకు పార్తీబన్

# క్షమాపణలు

ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్‌లో త్రిషను ఉద్దేశించి నటుడు, దర్శకుడు పార్తిబన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై త్రిష కూడా పరోక్షంగా స్పందించడంతో ఆయన మరో పోస్ట్ పెట్టారు. ఈ విషయంలో జరిగినదంతా తప్పుగా భావించారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదఅని తన పోస్ట్‌లో రాశారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది. అసలేం జరిగిందంటే.. గత కొన్ని రోజులుగా త్రిష ప్రేమకు సంబంధించిన రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఓ ఈవెంట్‌లో త్రిష గురించి పార్తిబన్ మాట్లాడుతూ.. ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. ఎందుకంటే ఆమె బయటకు వస్తే ఎక్కడ లేని సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష పరోక్షంగా స్పందించారు. 'చేతిలో మైక్ ఉంది కదా అని మాట్లాడితే కామెడీ అవ్వదు. అది కేవలం మూర్ఖత్వమే' అని పోస్ట్ పెట్టారు.



# ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నా

విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. 'సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి.



# ఈ నెల 12 న చలో గాంధీ భవన్



రేపు జరిగే కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు శాసనసభ్యులు )గారి కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ స్టేట్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ సిద్దిపేట జిల్లా చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు సంబందించిన వాల్ పోస్టర్ ని విడుదల చేశారు. ప్రొద్దున 11 గంటలకు ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడినుండి జగజీవన్ రావు విగ్రహానికి పూల మాల వేసి అక్కడినుంచి అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్తూపానికి నివాళ్లు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి గాంధీభవన్ లో పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి బైక్రమార్క గారు రాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరుఔతారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్స్ నరహరి, యేసు, జిల్లా కన్వీనర్స్ ముత్యాల యాదగిరి, పుట్ల ప్రసాద్, దాసు, నాయకులు బాలయ్య, కనకయ్య, బింగి యాదగిరి, బొడ్డు బాలరాజు,వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు లు పాల్గొన్నారు.



రాజ్యసభ కు యునాన్మసగ ఎన్నికయిన సందర్బంగాశ్రీ వేమ్ నరేందరరెడ్డి గారిని మార్యద పూర్వకంగా కలిసిన మహిళా రాష్ట్ర నాయకురాలు కొయ్య నాగమణిరెడ్డి









ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,అనుముల మండల కేంద్రంలో ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన ఆవుల ఆంజనేయులు గారి దశదినకర్మకు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు పట్టణ నాయకులతో కలిసి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, శోకసముద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,పెద్ద దిక్కు లేని వారి ఇంటికి నేనున్నానని అక్కున చేర్చుకుని ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

# పదవి స్వీకార మహోత్సవ ఆహ్వానం

మన ప్రియతమ నాయకులు, మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగ చైర్ పర్సన్ గా పదవి స్వీకారం చేయుచున్నారు. ఇట్టి పదవి స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు విచ్చేయుచున్నారు..ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరికీ ఇదే మా ఆహ్వానం..

తేదీ: 12-03-2026

వేదిక: గాంధీ భవన్, హైదరాబాద్

సమయం: సాయంత్రం 3 గం౹౹ కు

బొమ్మల యాదగిరి సిద్దిపేట మాజీజిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధ్యక్షులు అధ్యక్షులు








తేదీ 12/3/2026 రోజున గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ గా నూతన బాధ్యతలు స్వీకరించబోతున్న గౌరవ శ్రీ డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ మానుకొండూర్ శాసనసభ్యులు గారు బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి మాజీ టి పి సి సి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత మేడం గారికి, అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ గారిని, అదిలాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు బిక్కి గంగన్న మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్ సి విభాగం నాయకులు మేకల జితేందర్, పుంద్ర నర్సింలు ఆహ్వాన పత్రికలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కమిటీ మరియు మండలాల గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాను

జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

మీ
మేకల జితేందర్
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకుడు












# చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది

**చింతలపాలెం:-మార్చి 11 అన్వేషనేత్రం**



గేదలను తీసుకురావడానికి కృష్ణా నదిలోకి దిగిన ఇద్దరు బాలురు గల్లంతయ్యారు.. గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కృష్ణా నదిలోకి దిగగా, తిరిగి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. ప్రస్తుతం గజ ఈతగాళ్లు కలిసి నదిలో బాలుర కోసం గాలింపు కొనసాగుతోంది.రంజాన్ మాసం సందర్భంగా సెలవులు ఉండటంతో, ఈ ఇద్దరు బాలురు సమీర్, మరియు సద్దాం,ఆంధ్ర ప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని ఉర్దూ మీడియం మదర్సా పాఠశాలలో చదువుతూ స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు... నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి రాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది.సమాచారం అందుకున్న పోలీసులు, గ్రామస్తులతో కలిసి కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపట్టగా నేడు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. దీనితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ బంగారు ఆభరణాల దొంగ



**హుజూర్నగర్ ప్రతినిధి:-మార్చి 11 అన్వేషనేత్రం**

వాహనాల తనిఖీల్లో ఓ దొంగ బుధవారం పోలీసులకు పట్టుబడ్డాడు. పట్టణ ఎస్ఐ బండి మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి క్రాస్ రోడ్ వద్ద తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురం చెందిన కొప్పుల శ్రీకాంత్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో గమనించిన పోలీసులు అతని పట్టుకొని విచారించగా అతని వద్ద నుండి బంగారం వెండి వస్తువులు లభించగా వాటి గురించి అడగగా తాను రెండు నెలల క్రితం వెంకట్ నగర్ లోని ఒక ఇంటి యందు బంగారు పుస్తెలతాడు, బంగారు చెవి దిద్దులు, గత వారం రోజుల క్రిందట గోవిందపురంలోని ఒక ఇంటి నందు మూడు జతల పట్టిలు మూడు జతల దిద్దులు ఒక రోల్డ్ గోల్డ్ చైన్ దొంగిలించినట్లు శ్రీకాంత్ అంగీకరించాడు. కాగా అతను వద్దనుండి ఒక బంగారు పుస్తెలతాడు, నాలుగు జతల దిద్దులు, మూడు జతల వెండి పట్టీలు, ఒక రోల్డ్ గోల్డ్ చైన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు. గతంలో శ్రీకాంత్ పై హుజూర్ నగర్, గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులో కూడా ఉన్నాడని, శ్రీకాంత్ పై అతని భార్య కేసు పెట్టగా అది కూడా దర్యాప్తులో ఉన్నట్లు ఆయన తెలిపారు.

# పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా వీడ్కోలు సమావేశ కార్యక్రమం

**నేరేడుచర్ల:-మార్చి 11 అన్వేషనేత్రం**

పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్లనందు పదవతరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలుసమావేశం నిర్వహించి గౌరవ జిల్లాకలెక్టర్ విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ అందజేసిన పరీక్షా సామగ్రి కిట్ లను ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,స్థానికవార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,ఏఎంసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి రాపోలు నవీన్ అలక శ్రవణ్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు పాఠశాల విద్యార్థులు శతశాతం ఫలితాలతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తద్వారా పాఠశాలకు,పట్టణానికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి కోరారు రాజ సర్టిఫికెట్ తమ ఉజ్వల భవిష్యత్తుకు తొలిఅడుగు లాంటిదని అది విజయవంతంగా వేయాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అభిలషించారు విద్యార్థులు పాఠశాలతోగల 5సంవత్సరాల అనుబంధాన్ని పంచుకున్నారు అనంతరం నిర్వహించిన



సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అలరించాయి కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటే శ్వరరావు నరసింహారావు మాధవి నాగమణి ఎన్వి హర్షూన్ భానుమతి బికోజి వెంకట్ రెడ్డి రామ్మూర్తి బాలు జానయ్య ఎం యాదగిరి నగేష్ వినోద్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.







తెలంగాణ రాష్ట్ర నూతనంగా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జవీ రేవంత్ రెడ్డి మంత్రి లిశ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి దుద్ధిల్లా శ్రీధర్ బాబు మంత్రులు అందరు

# రైతుల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ లేదు..

**50 ఏళ్ళు అధికారం అనుభవించిన రాహుల్ గాంధీ నేటికి సొంత ఏళ్లు లేదు..**

**భూదాన్ భూముల దొంగలు కేటీఆర్ అని వ్యాఖ్యానించారు..**

**అన్వేషనేత్రం ప్రతినిధి**



27 వేల కోట్ల తో రైతు రుణమాఫీ చేసి రెండు లక్షల రుణమాఫీ తో 3 లక్షల మంది రైతులకు మేలు జరిగింది..14 లక్షల రైతుల సేకరణ ధాన్యం తో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది..16912 పైగా మద్దతు ధర ఇవ్వడం జరిగింది సన్న వడ్ల కు 1425 బోనస్ ఇవ్వడం జరిగింది.. 85000 కేంద్రాల్లో రైతులు ధాన్యం కు సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వం ది అన్నారు.. 9000 కోట్ల తో 65 లక్షల రైతులకు రైతు బరోసా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది అన్నారు.. కాంగ్రెస్ ప్రజా పాలన్లో రైతు రాజును చేసింది అన్నారు దీ=ూ పాలనలో రైతులకు వరి వేస్తే ఉరి అని చెప్పి, అనేక మంది రైతుల ఆత్మహత్యలకు కారకులు..దీ=ూ పాలకులు మన తెలంగాణకి అన్యాయం చేసిన పార్టీ టి దీ=ూ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో రాగానే రైతులకు పెద్ద పీట వేసి రైతు లేనిది రాజ్యం లేదు అని చాటి చెప్పారు.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం లో సన్నా వడ్ల కు బోనస్ ఇచ్చిన ఘనత అన్నారు, ఏకకాలంలో ఒకే సారి రెండు లక్షలు రుణ మాఫీ ఎక్కడ జరగలేదని తెలంగాణ రాష్ట్రంలో జరిగిందిఅని అన్నారు..కేటీఆర్ రైతుల గురించి మాట్లాడే మాటలు చూస్తుంటే సిగ్గుగా ఉంది అన్నారు, రైతు బంధు పేరుతో బినామీలకు కొండలకు గుట్టలకు పేరుతో దగా చేశారని మండిపడ్డారుకాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల రెడ్డి

# పెరిగిన వంట గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్నాం

## ప్రభుత్వాలు సహకరించి ధరలను నియంత్రించాలి (సూర్యాపేట హోటల్ అసోసియేషన్)



**సూర్యాపేట, మార్చ్11, అన్వేషనేత్రం :**

పెరిగిన వంట గ్యాస్ ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సూర్యాపేట హోటల్ అసోసియేషన్ సభ్యులు మనిగారడీ రమేష్ శెట్టి,(ఈసీ మెంబెర్ )పానుగంటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ లో ఏర్పాటుచేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న వంట గ్యాస్ ధరలను నియంత్రించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరో కొద్దిరోజులు పోతే వంట గ్యాస్ కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హోటలను నమ్ముకొని జీవిస్తున్న మాకు వంట గ్యాస్ ధరలు పెరగడంతో ఆర్థిక భారం మీద పడి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్నారు .వంట గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతుండడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అల్పాహారం మీల్స్ ధరలను పెంచడం జరిగిందని, ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు మురళీకృష్ణ, పరమేష్, రవ్వ సాంబయ్య, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, అన్సర్ బాబా,మొరిశెట్టి రాము, లక్ష్మణ్, నరేష్, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,అనుముల మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీ పిల్లి నాగయ్య-పుష్పమ్మ గారి దంపతుల కుమారుడు అనిల్ గారిని పెళ్ళికొడుకుని చేసే కార్యక్రమానికి ఆ గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల,అభిమానులు,పట్టణ నాయకులు కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# ఈద్గాలో అన్ని సౌకర్యాలు కల్పించాలి




**సూర్యాపేట, మార్చ్ 11, అన్వేషనేత్రం :**

ఈ నెల 21న జరిగే రంజాన్ పర్వదినం పురస్కరిం చుకుని ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని మునిసిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం భాషా నాయక తండాలో గల ఈద్గాను పరిశీలించి మాట్లాడారు. వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్థనలు చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈద్గామైదానంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పండగ రోజున నీటి వసతి కల్పించాలన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, విద్యుత్ బల్బులు లేని చోట బల్బులను ఏర్పాటు చేయాలని, మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంద్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి, డి ఈ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 13 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మహేష్, రమేష్, ఉప్పలయ్య, రసూల్, చాంద్ పాషా, రఫీ, చౌకత్ అలీ, బిక్షం, సాయి, జవాన్ రఫీ, వార్డు ఆఫీసర్ నరేష్, జానయ్య పాల్గొన్నారు.



**ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,అనుముల మండలంలో,శ్రీనాధపురం గ్రామంనందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీ శేఖర్ రెడ్డి-రమ గార్ల కుమారుడైన చి"సాయి చరణ్ రెడ్డి గారి పెళ్ళికొడుకును చేసే కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ జయవీర్ కుందూరు గారు**









నకిరేకల్ మండల మాజీ్రాజూ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు గారి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శు భాకాంక్షలు తెలియజేసిన.,
గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు





నకిరేకల్ నియోజకవర్గం :-
నార్కెట్‌పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

# శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు

**నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి**

కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించనున్న శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు మరియు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే గారు, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ మహోత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.








## హుజూర్నగర్ - కోదాడ రోడ్లకు మహర్దశ ?130 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



















Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434